:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తన :: **17.05.2022** ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

**01.** పల్లవి :

శరణాగత వజ్రఁ పంజరుడీతఁడు । చక్రధరుఁ డసుర సంహారుఁడు ॥
శరణాగత వజ్రఁ పంజరుడీతఁడు । చక్రధరుఁ డసుర సంహారుఁడు ॥

॥ శరణాగత ॥

**02.** అనుపల్లవి :

వెరవుతోడఁ తను శరణను వారి । వెనుబల మీతఁడే రక్షకుఁడు ॥
వెరవుతోడఁ తను శరణను వారి । వెనుబల మీతఁడే రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**03.** చరణం :

హరి నామోచ్చారణఁ తెగనికర్మ మవల వేరొకటున్నదా ।
అరసి ఎందు నమ్మిక చాలక ప్రాయశ్చిత్తంబులు చెప్పుదురు ।
ధర నెరఁగనివారేమనినాఁ తామసుల గొడవ యేమిటికి ।
హరిహరి యంటే దురితము లణఁగెను అతఁడే మాకిఁక రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**04.** చరణం :

శ్రీపతి దిక్కై కావఁగ మరియుఁను చేరని సంపద లిఁకనేవి ।
చాపల బుద్ధుల అది నమ్మక విచ్చలవిడి నోములు చెప్పుదురు ।
తీపులు పుట్టించి యెవ్వ రేమనినఁ తెలిపి వాదడువ నేమిటికి ।
శ్రీపతిఁ గొలిచితె చేరె సంపదలు జిగినితఁడే మా రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

**05.** చరణం :

అంతరాత్మ శ్రీ వేంకటేశ్వరుఁడు అన్యము భజింపఁ చోటేది ।
ఇంతట నమ్మిక దేవతాంతరము లేఁటేఁటివో మరి చెప్పుదురు ।
ఎంతలేదు ప్రాకృతజనముల భ్రమ యెవ్వరిఁ గాదన నేమిటికి ।
ఇంతకు శ్రీ వేంకటేశుదాసులము ఇతఁడే మాకిఁక రక్షకుఁడు ॥

॥ శరణాగత ॥

\- - -